# abhaya FOUNDATION®

an assurance for no fear...

# News Update
# April 2023



abhaya FOUNDATION®
an assurance for no fear...

## About abhaya News Update:

abhaya touches the heart of every one's life through its social work. We are committed to support and empower the most deserving communities in the country. abhaya team upholds its noble activities every month through this news letter. abhaya SoulDears (Volunteers) work tirelessly with abhaya's project work related data, updates, reports, photos, feedbacks, quotes, donations, etc., to design and update every news. The "abhaya News Update" reaches about 25,000 abhaya donors, well wishers, supporters, corporate, NGOs and others across the globe in the first week of every month by email and further posted on FB, WhatsApp, abhaya web links, Blog and Twitter, reaching another 25,000 people. This task of sharing our experiences with people has been going on since 2006. We aim to make people aware of our tremendous effort at abhaya for the betterment of human lives and we need your kind consideration, care and support. Your association with abhaya and feedback would help us transform lives and help people reach their full potential.

please share this newsletter within your community. With your support, we can create significant and long-term change in the social work for people who rely on it.


**Editorial Team**

Balachandra, Founder

Dr K Sailatha (Content/Editing)

A Rajasekhar Reddy (Special design support)

G Srinivasulu (Designing & Publishing)


**STOP**

**READ**

**MOVE**



**PARTICULARS** **PAGE**


| PARTICULARS | PAGE |
|---|---|
| Laurus Super 60 | 3 |
| Founder's Birthday Fund Raiser | 8 |
| Hunt the Summer 2023 | 12 |
| CSR Update - Telangana | 15 |
| CSR Update - Tamil Nadu | 28 |
| NGO Update | 29 |
| abhaya NGO Update - Andhra Pradesh | 30 |
| abhaya Home - Latest Update | 42 |
| abhaya Nithyaanna Seva Scheme | 45 |
| Educare Update | 46 |
| Educare Compass | 49 |
| Bharat Dharshan | 51 |
| Healthcare Update | 53 |
| Enlightenment | 54 |
| abhaya Board | 59 |
| abhaya SoulDears | 61 |
| Feedbacks | 62 |
| Bank Details | 64 |

# abhaya FOUNDATION

## సూపర్ 60 - 30 రోజుల ఉచిత భోధనా తరగతులు ప్రారంభం.




### చదువుతో పాటు విలువలకు పట్టాభిషేకము. అభయ నిస్వార్థ సంస్థల కృషి అభినందీయం.

అనంతపురం & శ్రీ సత్య సాయి జిల్లాలలోని ప్రభుత్వ పాఠ శాలల్లో ప్రస్తుతం 10వ తరగతి పూర్తి చేసిన 120 మంది విద్యార్థిని విద్యార్థులకు APRJC/ POLYCET/ RDTCET లకు 30 రోజుల ఉచిత భోదనా తరగతులు గురుకుల పద్ధతిలో, రోటరీ పురంలోని అభయ CCL సాధికారత ప్రాంగణములో ప్రారంభించ బడింది. లారాస్ లాబ్స్ వారిచ్చిన 10 లక్షల ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. చదువుతో పాటు విలువలకు పట్టాభిషేకము. అభయ నిస్వార్థ సంస్థల కృషి అభినందీయం. విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జీవితములో ఏది సాధించాలన్నా చదువుతో పాటుగా సంస్కారం ప్రధానం. ఇట్టి సంస్కారాన్ని అందించే ప్రయత్నం చేస్తున్న అభయ నిస్వార్థ బృందం వక్తలు ప్రశంసించారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహా దారు ఆలూరు సాంబ శివా రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. అభయ సంస్థ వ్యవస్థాపకుడు స్వామి బాలచంద్ర, నిస్వార్థ వ్యవస్థాపకుడు వెంకట్ తదితరులు సమావేశములో పాల్గొన్నారు. ఈ శిక్షణలో భాగంగా ఉన్నత ప్రమాణాలు గల ప్రభుత్వ ,ప్రభుత్వేతర ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠ్య పుస్తక రచయితలు, జిల్లా మరియు రాష్ట్ర విషయ నిపుణులు నిస్వార్థ సేవా భావంతో ఉచిత శిక్షణను అందించడం జరుగుతుంది. దేశంలోనే ఉన్నత సేవా ప్రమాణాలు కలిగిన *అభయ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారం (స్టడీ కిట్స్,స్టడీ మెటీరియల్,వసతి,పసందైన భోజనం మొదలైన) తో ఈ మహత్తర శిక్షణ 23 ఏప్రిల్ 2023 ఆదివారం ఉదయం 11గం.కు అభయ CCL అభయ ప్రాంగణము నందు ప్రారంభమైనది. 30 రోజుల విలువలుతో కూడిన శిక్షణ ఉంటుంది. ఎన్నిక అయిన పిల్లలకు అభయ లారస్ సంస్థ వారు 2000 రూపాయలు విలువ చేసే స్టడీ మెటీరియల్, యోగ మ్యాట్, బ్యాగ్ మొదలైనవి అందజేయడం జరిగింది. 120 మంది విద్యార్థులతో పాటుగా వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు. తల్లి తండ్రులు ప్రాంగణములో ఏర్పాట్లు చూసి ఎంతో ఆనందానికి లోనయ్యారు. రవి కాంత్ కేటరింగ్ వాళ్ళు మొదటి రోజు అందరికీ విందు భోజనం అందించారు. - **Team abhaya**

# Laurus Super 60
## A day at abhaya CCL Campus






**Super 60 - Outing**
**Thank you SRIT for buses**






***Thank you Sesha Sai for celebrating birthday of Sri VRamakrishna Rao with a difference!***

# Super 60 at Uravakonda




నిరుపేద గ్రామీణ విద్యార్థిని విద్యార్థుల లోని ప్రతిభను గుర్తించి " విలువలతో కూడిన విద్యను" అందించాలన్నది నిస్వార్థ బృందముల సంకల్పము. అది అభయ శ్రీ బాలచంద్ర స్వామీజీ కలయికతో సంపూర్ణమైంది. సూపర్ 6 0 అనంతపురం మరియు శ్రీ సత్య సాయి జిల్లాల లో నలు దిశలకు వ్యాపించబడింది.

అనంతపురం వెనుకబడిన జిల్లా, అందులో ఉరవకొండ నియోజకవర్గం అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతం, ఈ ప్రాంతంలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు, పర్యావరణానికి మరియు ప్రజల కొరకు ఏదైనా సేవ చేయాలని ఉద్దేశ్యము.

ఇటువంటి విద్యకు super -60 అనే నామకరణం చేసి, ముచ్చటగా మూడో సంవత్సరం సూపర్ 60 కి అంచనాలు పెరిగిపోయి రోటరీ పురము లోని అభయ CCL ప్రాంగణము లో వసతి తో కూడిన తరగతులు మరియు ఉరవకొండలో వసతి రహిత తరగతులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసాము. ఉరవకొండ లైన్స్ క్లబ్ వారు భవన సదుపాయాన్ని ఇచ్చారు. అభయ సంస్థ లారాస్ సంస్థ వారి ఆర్థిక వనరులతో మరియు ఎంతో మంది దాతల సాయంతో అభయ సంస్థ ఎందుకు తోడు నిలచింది.

ఉరవకొండ నియోజకవర్గం నూరు గ్రామాల కలయిక, గ్రామీణ నేపథ్యం ఉండి ప్రతిభ సమర్థత కలిగినటువంటి, మంచి పిల్లలను ప్రత్యేకమైనటువంటి పరీక్ష నిర్వహించి, ఎన్నిక చేయటం జరిగింది, ఉరవకొండ పట్టణానికి సుమారుగా 20 కిలోమీటర్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి పిల్లలు, సూపర్ 60 తరగతులకు ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 5 : 4 5 నిమిషాల వరకు శిక్షణ తీసుకుంటున్నారు.

విద్యార్థిని విద్యార్థులలో రోజురోజుకు విలక్షణమైన, విభిన్నమైన,సృజనాత్మకమైన మార్పులు స్పష్టంగా అగుపిస్తున్నాయి. పిల్లలలో బాగా మార్పుకు దోహదపడిన ప్రధానమైన అంశాలు

12 నుంచి 1:00 మధ్యలో జరిగే నిజ జీవిత కథలు, జీవిత నైపుణ్యాల తరగతి. బాలచంద్ర స్వామీజీ దివ్య సందేశాన్ని ఇచ్చే రోజు సాయంకాలపు క్లాసు రెండవది. సమర్పణ భావం సమర్థత, అంకితభావం,అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం. సమయపాలనతో, సమర్థవంతమైన నిర్వహణ. సమయపాలన, పౌష్టిక ఆహారం మొదలగునవి.

మొదటి ఆదివారం విహారయాత్రకు వెళ్లి పొందిన అనుభూతి, ఆనందం, ఆహ్లాదం

విలువలతో కూడిన విద్య అనే భావజాలం బాలచంద్ర స్వామి ముఖము నుంచి ఒక అమృతంలా ఒక భగవద్గీత శ్లోకంలా భారతదేశం నలుమూలల ఈ విద్యా వ్యవస్థలోకి ఇలాంటి విద్యను ప్రవేశపెట్టాలి అనే అంతలా వస్తుంటుంది. వారి ప్రయత్నం నిరూపమానం,అభయ ఫౌండేషన్ సేవలు అజరామం. - **ఓబులేసు, కేంద్ర నిర్వాహకులు, ఉరవకొండ**







## Super 60 - Sponsors

| | |
|---|---|
| Laurus Labs | 10,00,000 |
| CS G Raghubabu | 1,20,000 |
| Ramana | 1,00,000 |
| Rajeswari | 10,000 |
| Balachandra | 6,000 |
| CS T Sriram | 5,000 |
| S Vinod | 3,000 |
| S Rajeswaramma | 2,000 |
| Smt R Lakshmi | 3,000 |
| Umadevi | 2,000 |
| Veena Rajesh | 4,200 |
| GV Sanath | 5,000 |
| Sailaja | 5,000 |
| Bhogesh | 2,500 |
| Radha Reddy | 1,000 |

## నిస్వార్థ అభయ ఫౌండేషన్ ని అభినందించిన అనంతపురం జోనల్ లైన్స్ క్లబ్ సభ్యులు



ఉరవకొండ, మే 01 (అనంత ప్రభ )

అనంతపురం జోనల్ లైన్స్ క్లబ్ సభ్యులు నిస్వార్థ అభయ ఫౌండేషన్ ని అభినందించారు,సూపర్ సిక్స్టీ చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు అందించారు

నిస్వార్థ ఫౌండేషన్ అధ్యక్షులు వెంకట్ ప్రధాన కార్యదర్శి నాగమల్లి ఓబులేష్ గారు వెల్లడించారు

లయన్స్ క్లబ్ ఆఫ్ ఇండియా అనంతపురం జోనల్ సభ్యులు,ఉరవకొండ లయన్స్ సభ్యులు అందరూ కూడా సూపర్ సిక్స్టీ విద్యార్థినీ విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ స్ఫూర్తి సందేశాన్ని అందిస్తూ ఎటువంటి సహాయాన్ని అయినా అందించడానికి మేము సిద్ధం అని తెలియజేశారు,నిస్వార్థ అభయ ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో సూపర్ సిక్స్టీ విద్యతో కూడిన విలువలు కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారుlభారతదేశ విద్యా వ్యవస్థలో ఒక విప్లవంలా దూసుకొస్తున్న సూపర్ సిక్స్టీవిధానం ఉరవకొండ నిస్వార్థ సంస్థలో ఉద్భవించినందుకు వారిని అభినందిస్తూ,ఈ సూపర్ సిక్స్టీవిలువలతో కూడిన విద్యా విధానం భారతదేశంలో టెన్త్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అందరికీ చేరుకోవాలని ఆకాంక్షించారు











## విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉత్తమ మార్గంలో పయనిస్తారని అభయ సంస్థ ప్రతినిధి బాలచంద్ర పేర్కొన్నారు. నీలారెడ్డిపల్లి వద్ద ఏర్పాటైన అభయ ఆశ్రమంలో ఆదివారం సూపర్-60 కార్యక్రమం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పదో తరగతి పూర్తి చేసిన 120 మంది విద్యార్థులను ఎంపిక చేశామని, ఉన్నత చదువుల కోసం పోటీ పరీక్షల నిమిత్తం వారికి 30 రోజులు శిక్షణ ఇస్తామన్నారు. అందుకుగాను లారస్ ల్యాబ్స్ సంస్థ రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ సలహాదారు సాంబశివారెడ్డి మాట్లాడుతూ అభయ సంస్థ నిరుపేద విద్యార్థులను ప్రతిభ ద్వారా ఎంపిక చేసి ఉన్నత చదువుల్లో ప్రవేశాల కోసం శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.



స్టడీ మెటీరియల్ అందిస్తున్న సంస్థ ప్రతినిధులు




ప్రియమైన సూపర్ 60 - 2023 విద్యార్థులకు
ప్రేమ పూర్వక శుభాకాంక్షలు మీ అందరికీ
స్వాగతం ఉన్నత విద్యాభ్యాసమునకు
ఈ ప్రయత్నం మీ బంగారు భవిష్యత్తు కోసం
వచ్చే 5 ఏళ్ల మీ జీవితానికి మొదటి మెట్టిది
అదియే రాబోవు 60 ఏళ్లకు అలవాలమయ్యేను
వృథా చేసారా అవుతుంది మీ జీవితం దుర్భరం
All the best my Dear students

**- Ravikumar, Director (Finance) Laurus Labs, Hyderabad**



***Dear Smt Gouthami IAS Thank you for the kind time given for the cause of abhaya Foundation. We will be grateful for consenting to grace the inaugural event at 11AM on 23.04.2023***

Super 60 Thank abhaya Soul Dear Nageswari Paramesh (Watchman working @ abhaya Campus, Ananathapuram) very kindly handed over 50kgs Rise for serving @ Super 60 program



Super 60 Thank abhaya Soul Dear GV Sanath, Harsha Jewellery, Anantapuram for sponsoring a meal for Super 60 Students . They are replicating legacy of Late Gonugundala MalliKarjuna and Raga Sudha. Happy to their kind heartedness and lending hands.



For me in life...everything is a miracle. We received an estimate to arrange the food, asking for advance for Super 60@Uravakonda...it was (21/4/2023) at 21:16PM while I was telling the organiser that we have a budget for only one center...advised him to think of probable ways and means to get funds for the second Center...exactly at that time I received a call from beloved Trustee CS G Raghu Babu, which is out of the blues...it's like divine intervention. GOD has chosen him as an answer to our Pure Sankalpa. He said considering his 50th Birthday on Sri Ramanavami during the month, he decided to provide Rs.1.2lakhs which is exactly the bill for the entire food cost at Uravakonda. I have nothing else to offer other than Love to Dear Raghu. Prayers for his well-being. - **Balachandra**





Sri Ramana, Ravikanth Caterers, Anantapuram, very kind enough to serve food for Super 60 participants (500 people) on Inaugural and Closing events on 23rd April & 23rd May 2023. We salute them for their generosity. - **Team abhaya**



# abhaya FOUNDATION

## Founder's Birthday Fund Raiser




Heartfelt Gratitude and Thanks to hundreds of well-wishers across the globe who pooled close to Rs. 12,00,000/- to abhaya Foundation on the eve of My 54th Birthday. Unimaginable Miracle this is. I bow before everyone of those who donated.







Melting away for others... Pushing myself for the people... Wearing out for the world... but, truly don't want to return again! Thank you for the love and care. I am blessed by your presence in life!!

Am indebted to thousands of well-wishers who wished me for my Birthday on 6th April 2023 while I crossed 53rd Milestone and entered into 54... during the last 30 days...

It's an amazing divine feat, GOD created in my life. I bow before everyone with love and life for their love and kindness.

- **With Love, Balachandra.**



Wishing you a Very Very Happy Birthday Dear Bala. Praying almighty to shower Good Health, Strength, Patience and more on you to serve needy. - **CA SN Rangaiah, President, abhaya Foundation**

Dear Bala, Many Many Happy returns of the Day. God Bless you. I wish you fantastic health and energy to continue to serve lakhs of people. - **CS G Raghubabu, Trustee, abhaya Foundation**





Many happy returns of the day. May God bless you with good health, patience and energy. - **CA BV Prasad, Board Member, abhaya Foundation**

Many more happy returns of the day Bala. God bless you with all the strength that you need in pursuit of goals of abhaya. - **CS PS Rao, Trustee, abhaya Foundation**





Wishing you a very Happy birthday. I know even today you will be engaged in serving the needy. I pray to God to give you good health and a long life. We need GEM of people like you sir. **- K Pavan Kumar, Board Member, abhaya Foundation**



Many happy returns of the day. Wishing you a great year ahead. - **CA S Radhakrishna, Trustee, abhaya Foundation**

Wish you a very Happy Birthday Bala. May GOD bless you a Healthy Pleasant and Purposeful Life.- **CA AV Sathish, Kumar, Trustee abhaya Foundation**



Happy Birthday to you Sir. Thanks to you for all your precious time and life lessons to all of us. All your teachings motivated staff, students and also me (Parent). I thank Principal madam and the staff for this opportunity to the children. I didn't see a person like you in real life Sir. I wanted to talk with you but I did not get the chance Sir. - **Parent visitor to TSRJC, Edapally, Telangana**



Annaiah, by the Divine grace of Swami you have got a wonderful birth of human life and to top it up Swami has given you the immense strength and tranquility to do niswartha seva which you are doing with no bounds and limitations. On your birthday would like to take part in the seva activity by tan man and dhan. Please accept this small token of love from my end for the bigger cause from me as udata sahayam. - **Shiva Kumar, Director, Haru Solar, Hyderabad**

MANY MORE HAPPY RETURNS OF THE DAY SIR ! I would like to extend my warmest birthday wishes to you on this special day. May you have a wonderful year ahead filled with joy, good health, and success in all your endeavors. On behalf of everyone at our School, I want to express our deepest gratitude for your generous donation. Your support has enabled us to provide better education and facilities to our students, and we are truly grateful for your kindness and generosity.

abhaya efforts and commitment to improving the lives of others are truly inspiring, and we are honored to be a part of your mission. We hope to continue our partnership with your organization and work together towards a better future. Once again, happy birthday, and thank you for everything you do! - **Manju Sri, TSRS & JC (G), Bodhan @ Yedapally .**

Swamiji, may your birthday be blessed with continued great work and abundance in serving the society. May you be blessed with good health and unbridled energy. Many happy returns of the day. - **Chandrima, Director, Dhanush Infotech, Hyderabad**



May you enjoy every moment of this special day ! Happy birthday. A prayer for you on your birthday. May God bless you and grant you long life, prosperity and happiness for all your days! **- Dattatraya & Family, Hospet, Karnataka**

మిమ్మల్ని కన్న మీ తల్లిదండ్రులకు,
మీకు జ్ఞానాన్ని ఇచ్చిన గురువులకు,
మన అభయ దిగ్విజయ పరంపరకు,
మీ నిరంతర, నిర్విరామ సేవలకు,
అలుపెరగని మీ అవిరళ కృషికి,
నిర్భాగ్యులకు, గ్రామీణ మహిళలకు
నిరుద్యోగ యువతకు మీరందిస్తున్న సహాయ
చైతన్యానికి సహస్ర కోటిపాద నమస్కారాలు.
54వ జన్మదిన శుభాకాంక్షలుతో.



మీ వస్త్రధారణ విభిన్నం, మీ వ్యక్తిత్వం విలక్షణం,
మీ భావజాలం సృజనాత్మకం, మీ 53 ఏళ్ల
జీవితం మహాద్భుతం, మీరు జైకిసాన్ ను
ఆహ్వానించడం మేము చేసుకున్న అదృష్టం

భరతమాత ముద్దుబిడ్డ శ్రీ బాలచంద్రుడు
భారత దేశ ప్రజలు గర్వించదగ్గ సేవకుడు
భారతదేశ నలుమూలల ప్రచండ సేవా వేగంతో
దూసుకెళ్తున్న సేవా సునామీ శ్రీ బాలచంద్రుడు

54వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా శ్రీ బాలచంద్ర స్వామీజీ కి భారతదేశ రైతు సోదరులు & రైతు కుటుంబాల తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు... శతమాన భవతి. నూటికో కోటికో ఒక్కరూ. ఎప్పుడో ఎక్కడో పుడతారు. అది మీరే మీరే బాలచంద్రుడు. భగవాన్ శ్రీ సృసాయిబాబా స్వామీజీ ఆశీస్సులు మీకు మెండుగా దండిగా నిండుగా ఉంటాయని ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు అందిస్తున్నాము - **రజనీ ఓబులేష్, జైకిసాన్ ఫౌండేషన్, ఉరవకొండ.**

నమస్తే గురూజీ, మీకు జన్మదిన శుభాకాంక్షలు...మీరు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాను...మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలు విలువైనవి...వెలకట్టలేనివి...మీ సేవలు ఇలాగే నిరంతరం కొనసాగాలని... మీకు ఆ దేవుడు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.... గురూజీ. మీతో కలిసి పనిచేయడం నా అదృష్టం స్వామీజీ... **జయరామ్, నిస్వార్థ సభ్యులు, ఉరవకొండ**






పుట్టిన రోజు శుభాకాంక్షలు, ఇలాటి పుట్టిన రోజులు వంద వసంతాలు జరుపుకోవాలి, కొన్ని వేల మంది జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకొంటూ, అ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల మీపై వుండాలని కోరుకోరుకుంటున్నాను. - **PSR Murthy, Director, abhaya Youth Empowerment**



ఈ రోజొక ప్రత్యేకత వుంది
సమాజానికొక మేలిముత్యం
బడుగుల కొక ఆశాకిరణం
మా బాలచంద్రుని జననం!



అభాగ్యుల పాలిట అపన్న హస్తము
మీ ఆప్యాయత, జాలి, అనురాగము
దయా, కరుణ సేవా దృకథము
చేసెనులే సేవకు పట్టాభిషేకము

మీరు 54వ సంవత్సరంలోకి అడుగిడిన శుభసందర్భంలో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.ఆ భగవంతుడు మీకు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకుంటున్నాను. - **చంద్ర మోహన్, టీచర్, బాచుపల్లి, తెలంగాణ**

Good mornig! Dear Bala! Transferred Rs.16200/-. This is on account of your 54th birthday & 16 years of abhaya self-less services - CS M Adinarayana, Hyderabad



## Founder's Birthday Fund Raiser - Donations

| Donor | Amount |
|---|---|
| Subash Chabria | 25000 |
| CS M Adinarayana | 16200 |
| CS Sridevi M | 12042 |
| Shivakumar | 10800 |
| CA Ganesh Guruswamy | 10800 |
| Chandrima Dhanush | 10800 |
| Shruthi5400Suhasini | 5400 |
| Sudha Sathish | 5400 |
| Mahender Reddy | 5400 |
| CS Ranga Kumar | 5400 |
| Sricharan Lakkaraju | 5400 |
| Shantha Leelavathi | 5400 |
| Sasidhar Tiruveedhi | 5400 |
| Chandrasekhar | 5400 |
| Venkatesh Gajwell | 5400 |
| Suresh Gajwell | 5400 |
| CS Mohith Kamdar | 5000 |
| S Sabarish | 1458 |
| Mallavarapu | 1116 |
| Savithri P | 1116 |
| Yashaswini Manasa | 1080 |
| Rupineni Lakshmi | 1080 |
| EJP Prasad | 1040 |
| Gopal Gopi | 540 |
| Rajendra Prasad | 540 |
| Rebba Rajesh | 540 |
| Ravula S | 540 |
| Arelli Pranhanjan | 540 |
| **Total Amount** | **159632** |

# LABOUR

Photography show by
KANDUKURI RAMESH BABU



C O M I N G   S O O N

SAMANYASHASTRAM GALLERY

Celebrating the ordinary since 6 & half years

#8-1-284/OU/227, 2nd Floor, Manikonda Road, OU Colony, Shaikpet,
Hyderabad, Telangana-500008. contact : 9948077893

Sponsors

# abhaya FOUNDATION

# Hunt the Summer 2023

Regal Rexnord




**Mango says...Man Go for SERVICE!** Every summer, whenever I touch Mango...I get such thoughts. Today being Sunday, I am providing the list of the services we can do during Summer:

1. Water bowls for Birds / Animals
2. Water to plants
3. Keep Water pots
4. Distribute butter milk
5. Caps for pedsetrians
6. Cheppal for poor
7. Planting seeds.
8. Take part in water service
9. Umbrellas for the needy

Barring Point 9, others can be done by any one. Hence, we at abhaya FOUNDATION decided to serve Umbrellas to those who are suffering under the sun during next 3 months. Each one costs Rs.2000/- (Conopy) Rs.600/-(Medium) and Rs.250/- (Small). We placed order for 3000 units. You can consider donating as per your wish. Collect Umbrellas from abhaya centers in AP/TS/KAR/TN.

Man...Go...Serve. That's the best thing we can do in life! - **Balachandra**











గత 10 రోజులుగా రాష్ట్రంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున నిత్యం ఎండలోనే ఉంటూ జీవనోపాధికై రోడ్డువెంబడి తోపుడు బండ్లు పెట్టుకునే చిరు వర్తకులకు ఉపయుక్తంగా ఉండే చలువ గొడుగులు పంపిణీ కార్యక్రమం అభయ ఫౌండేషన్ వారి సహాయ సహకారాలతో ఈరోజు ఖమ్మం మూడవ పట్టణ బిజెపి నాయకులు అంకటి పాపారావు మరియు భద్రం గార్ల కోరిక మేరకు వారితో కలిసి గొడుగులను పంచి, ఎండలు ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారికీ సూచించటం జరిగింది.

In extending collaboration on giving Free Car Driving Training to Jana Chaitanya Samithi, 10 Umbrellas were given to distribute to the needy by abhaya Foundation at Sattenapalli, Palnadu District, Andhra Pradesh.

We distributed them to the needy, working under the scorching sun like vegetable vendors, fruit sellers and others around Sattenapalli, Pedakurapadu, Amaravathi Panchayats by involving volunteers in this mission .

Special thanks to abhaya Foundation and Regal Rexnord who thought and planned for the needs of the very poor for such a kind initiative. - **Vijay, Sattenapalli**

అభయ ఫౌండేషన్ వారి సహకారంతో మార్టూరు నందు అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ వారు చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు వారికి మరియు చెప్పులు కుట్టే వృత్తి చేసుకునే వారికి గొడుగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మార్టూరు శ్రీ ఎస్ కే టి ఫిరోజ్ గారు లబ్ధిదారులకు గొడుగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో వీధి వ్యాపారస్తులకు ఎండ నుండి రక్షణ కోసం గొడుగులను పంపిణీ చేయడం ఎంతో సంతోషించి దగ్గర విషయమని చాలా మంచి కార్యక్రమం చేపట్టినటువంటి అభయ ఫౌండేషన్ వారికి మరియు అవార్డు సంస్థ వారికి అభినందనలు తెలియపరిచారు. అవార్డు స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ రమణయ్య గారు మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని దాదాపు 30 వేల రూపాయలు విలువైన గొడుగులను పంపిణీ చేస్తున్నామని మరి కొద్ది రోజుల్లో ఇంకా కొన్ని గొడుగుల్ని మిగతా వారికి పంపిణీ చేస్తామని ఈ కార్యక్రమానికి సహకారం అందించిన అభయ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు అని తెలియపరిచారు. **- Team Award NGO, Martur, AP**

నాయక్ నగర్ లో ఉంటూ కలెక్టర్ ఆఫీస్ కు ఎదురుగా ఉన్న కూడలిలో కాలానుగుణంగా పళ్ళు విక్రయిస్తున్న రెడ్డమ్మ అనే మహిళ ఎండలో పళ్ళు విక్రయిస్తుండడం గమనించి అభయ ఫౌండేషన్ తరపున గొడుగును ఉచిత పంపిణీ చేయడం జరిగింది అందుకు ఆమె ఎంతో ఆనందించి అభయ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపింది. పాత ఊరు తాడిపత్రి బస్టాండ్ లో సుంకమ్మ అనే మహిళ గత 36 సంవత్సరాలుగా అరటి పళ్ళు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నది ఆమె ఎండలో పళ్ళు విక్రయించడం గమనించి అభయ ఫౌండేషన్ తరపున ఉచిత గొడుగు పంపిణీ చేయడం జరిగింది అందుకు ఆమెతో ఆనందించి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేసింది నాకు ఈ అవకాశం కల్పించినందుకు అభయ ఫౌండేషన్ కి బాలచంద్ర గురూజీ గారికి ధన్యవాదములు - **లక్ష్మి, టీచర్, అనంతపురం**






Life is a boon for some and a constant struggle for some people. In old age, there are some who have to work hard even when their body is not cooperating. There are some people who struggle to survive every day by burning in the sun and raining on the side of the road selling fruits, vegetables, lemons, flowers and small maps, sewing sandals. It is precisely to help such people that Abhaya Foundation has launched a program called "Hunt the Summer". As a part of this, ten umbrellas were given to Sai Educational Society and Machers. Members of our organization recognized such deserving persons who really need help and handed over umbrellas to them. At that time, the light on their faces, the joy in their eyes, their feelings were priceless. This gesture may not alleviate their poverty. But the courage (abhayam) that there are those who think for people like them gives them the strength to survive.. We would like to thank Abhaya Foundation on this occasion for making us a part in their mission. **- Sai Educational Society Macherla**

## చిరు వ్యాపారులకు అభయ గొడుగుల పంపిణి.




కడప పట్టణంలో అతి తీవ్రమైన ఉష్ణోగ్రతను లెక్కచేయకుండా వారి పొట్ట కూటి కోసం రోడ్డు పక్కన కూరగాయలు, పండ్లు అమ్ముకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు అభయ ఫౌండేషన్ రీగల్ రెక్స్నార్డ్ వారి ఆర్థిక సహాయంతో మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ వారు 20 మంది చిరు వ్యాపారులకు గొడుగులు అందజేయడం జరిగింది. మండుటెండలలో గత 20 సంవత్సరాలనుంచి వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులు అభయ గొడుగులు అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు . ఈ వేసవిలో ఈ గొడుగుల ద్వారా వడదెబ్బ లాంటి ప్రమాదాలనుండి తమను తాము కాపాడుకునేందుకు గొడుగులు ఉపయోగ పడతాయి. - **విజయ్ కుమార్, మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్, కమలాపురం.**



# abhaya FOUNDATION
# CSR Update - Telangana

## అభయ ఫౌండేషన్ సహకారంతో బహదూర్ గూడ పాఠశాల జిగేల్

### 900 మంది విద్యార్థులకు మేలు చేసిన ఫౌండేషన్

ఎల్బీనగర్ ఏప్రిల్15( ప్రజా దర్బార్): పట్నం సర్కార్ బడిలో 900 మంది విద్యార్థులు చదవడం ఓ అద్భుతం కాగా ఆ బడిలో సౌకర్యాల కల్పన కోసం అభయ ఫౌండేషన్ వారు ముందుకు వచ్చి ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ గూడ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారుగా 20 లక్షల రూపాయలతో వసతులు కల్పించి విద్యార్థులు వారి తల్లిదండ్రుల తో షహభాష్ అనిపించుకుంటున్నారు. హైదరాబాదు పట్టణంలో కార్పొరేట్ స్కూలు మరియు ప్రైవేట్ పాఠశాలలు డామినేషన్ చేస్తున్న ప్రస్తుత తరుణంలో బహదూర్ గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరుపేద విద్యార్థులు, పట్నం వలస వచ్చి బతుకుతున్న నిరుపేదల పిల్లలు సుమారుగా 900 మంది చదువుతున్నారని విషయం తెలుసుకున్న అభయ ఫౌండేషన్ వారు స్పందించి పాఠశాలలో 12 లక్షల రూపాయల వ్యయంతో అధునాతన సౌకర్యాలు కల్పించి డైనింగ్ హాల్ షెడ్డు నిర్మించారు. అదేవిధంగా పాఠశాలలో రెండు లక్షల రూపాయల వ్యయంతో కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచడంతోపాటు ఐదు లక్షల రూపాయలతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఆ పాఠశాల రూపు రేఖలే మార్చేశారు. అభయ ఫౌండేషన్ వారు పాఠశాల అభివృద్ధికి





సహకారం అందించడం పట్ల ఆ పాఠశాల చెందిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

Nord Anglia Education CSR నిధుల సహకారంతో ప్రభుత్వ ZPHS, బహదూర్గూడ, ఎల్బీనగర్లో 15 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ మరియు 5kw సోలార్ పవర్ ప్లాంట్ ను 19.04.2023 నాడు 12.30 గంటలకు చాలా గొప్పగా ప్రారంభించడం జరిగింది.ఈ ప్రారంభోత్సవానికి అభయ పౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ బాలచంద్ర మరియు Nord Anglia Education మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ క్రిస్టఫర్ & వారి బృందము విచ్చేశారు. కన్నుల పండుగ గా జరిగిన ఈ కార్యమములో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ & సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ ప్రారంభోత్సవం సమావేశం పదవ తరగతి విద్యార్థిని ప్రార్థన గీతం తో ప్రారం మైనది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను మరియు జిల్లా పరిషత్ బహదూర్గూడాకు చేసినటువంటి పనుల గురించి వివరించడం జరిగినది. పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు తెలియజేసి నారు. విద్యార్థినీ, విద్యార్థులు అభయ పౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను, Nord Anglia Education వనరులతో ZPHS బహదూర్గూడాకు చేసిన సాయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు, నార్డ్ ఆంగ్లయా ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టఫర్ మాట్లాడుతూ విద్యార్థులతో కలిసి పాఠశాలలో డైనింగ్ హాల్, సోలార్ పవర్ ప్లాంట్ ను ప్రారంభించినందుకు ఎంతో సంతోషంగా ఉన్నదని చెప్పినారు, మరియు అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర సార్ గారు, మాట్లాడుతూ విద్యార్థులను ఉపాధ్యాయులను చాలా ఉత్సాహపరిచారు.






Nord Anglia Education సహకారంతో నిర్మించిన సోలార్ పవర్ ప్లాంట్ మరియు డైనింగ్ హాలును చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలియజేసినారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు విద్యార్థులకు మంచి భోజనము, మిఠాయిలు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగినది. చివరగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అభయ ఫౌండేషన్, నార్డ్ ఆంగ్లియ ఎడ్యుకేషన్ సహకారంతో CSR క్రింద పాఠశాలకు నిర్మించిన సోలార్ పవర్ ప్లాంట్ వలన విద్యుత్తు బిల్లు ప్రతి నెల 3000 వరకు ఆదా అవుతుందని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచడం వలన పాఠశాలలో రాత్రి సమయాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉంటుందని, డైనింగ్ హాల్ నిర్మాణం వలన సుమారుగా 900 మంది విద్యార్థులు అన్ని కాలల్లో కూర్చుని తినుటకు వీలుగా ఉన్నదని సంతోషం వ్యక్తం చేసినాడు. పైవన్నీ నిర్మించడం వలన అభయ ఫౌండేషన్ కు మరియు Nord Anglia Education కు, ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు పాఠశాల తరఫున, ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల తరఫున తెలియజేశాడు. - **అరుణ్, ప్రధానాచార్యుడు, ZPHS, బహాదూర్గుడ, రంగారెడ్డి జిల్లా.**

Thanku is a very small word to express our gratitude to the NORD Team for the time spent with Govt School at Bahadurguda on 19th April 2023. Their kind CSR Funds Rs.15lakhs made a heavenly difference to 900+ students of this school. It increased the confidence of the Teaching Staff. We bow before them for the generosity they have shown to community around as a true and responsible corporate. Salute to them. Today we have a dedicated Dining Facility and 5KW Solar Power Plant at the School.- **Team abhaya.**

## సామాజిక బాధ్యతతో సేవలందించాలి

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పనకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తమ వంతు సహకరించాలని నార్డ్ ఏంజిలా ఎడ్యుకేషన్ సంస్థ(లండన్) మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టఫర్ అన్నారు. ఎల్బీనగర్‌లోని బహాదూర్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భోజనం చేసేందుకు, పాఠశాలలో విద్యుత్తు సరఫరాకు రూ.15 లక్షల నిధులతో భోజన షెడ్డును, 5 కేవీ సోలార్ పలకలను నిర్మించారు. బుధవారం వీటిని పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అరుణ్ మాట్లాడుతూ లండన్‌కు చెందిన సంస్థ విరాళంతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన అభయ ఫౌండేషన్ సహకారంతోనే సాధ్యమైందన్నారు. అభయ ఫౌండేషన్ అధ్యక్షుడు బాలచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు అందాలన్నారు. సంస్థ ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాలచంద్ర, పక్కన క్రిష్టఫర్, అరుణ్‌లు



## అభయ ఫౌండేషన్ ఔదార్యం

హైదరాబాద్ ఏప్రిల్ 16 (నిఘా న్యూస్)హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్నా అభయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఔదార్యం చాటుకుంది. ఎల్ బీనగర్ బహదుర్ గూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఇబ్బందులు తెలుసుకుని చొరవ తీసుకుంది. డైనింగ్ హాలుతోపాటు ప్రహరీ గోడ ఎత్తు పెంపునకు చేయూత ఇచ్చింది. 12 లక్షల రూపాయలు వెచ్చించి ఈ రెండు పనులను పూర్తి చేసింది. అంతే కాకుండా సౌర విద్యుత్ కేంద్రం నెలకొల్పింది. నార్డ్ ఎంజీలా ఎడ్యుకేషన్ సంస్థ సహకారంతో సి ఎస్ ఆర్ క్రింద చేపట్టింది. ఈ ప్లాంట్ ఏర్పాటు వల్ల ప్రతి నెల ఐదువేల రూపాయల మేర విద్యుత బిల్లు తగ్గింది ఈ నేపథ్యంలో ఆయా సంస్థలకు ప్రధానోపాధ్యాయుడు అరుణ్, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు.

# abhaya FOUNDATION
## CSR Update - Telangana

Regal Rexnord

### అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతాభివందనములు

మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం వస్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జిల్లాలోనే ఒక ప్రత్యేక స్థానం ఉన్నది. దశాబ్దాల చరిత కలిగి ఎందరో విద్యార్థులకు జ్ఞానామృతాన్ని ప్రసాదించి వారి ఉన్నతికి మార్గదర్శనం చేసిన పాఠశాల ఇది. ఈ పాఠశాలలో అభ్యసించిన విద్యార్థులు ఎందరో నేడు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థాయిలో వెలుగొందుచున్నారు. ఈ పాఠశాల విద్యార్థులను అమ్మలా లాలించింది నాన్నల రక్షించింది గురుపై మార్గదర్శనం చేసింది. విశాల హృదయంతో విద్యార్థులను విశాల ప్రపంచంలోనికి ముందడుగు వేయించింది. కానీ తాను మాత్రం అలాగే ఉండిపోయింది. వసతుల లేమితో అల్లాడుతూనే ఉంది. తన స్థితిగతుల అభివృద్ధికై చేయూతనిచ్చే వారికోసం ఆత్రంగా ఎదురు చూస్తూనే ఉంది. సుమారు 15 నెలల క్రితం ఈనాడు దినపత్రికలో "ఒక్కటి కెళ్లాలన్నా ఉక్క బట్టాల్సిందే "అనే శీర్షిక తో వచ్చిన కథనం చూసిన అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారు స్పందించి పాఠశాల విద్యార్థులకు సరిపడే రీతిలో మూత్రశాలల నిర్మాణానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయం. అభయ ఫౌండేషన్ వారు రెండు లక్షల రూపాయలతో మూత్రశాలల నిర్మాణాన్ని చేపట్టారు. వీరికి తోడుగా మూడున్నర లక్షల రూపాయలతో స్థానిక ఎంపీటీసీ గారు కూడా తన ఎంపీటీసీ నిధులను వెచ్చించి మూత్రశాలల నిర్మాణంలో భాగ స్వాములైనారు. అభయ ఫౌండేషన్ మరియు ఎంపీటీసీ గార్లు సంయుక్త సహకారంతో నాలుగు యూనిట్లు ( రెండు ఇండియన్ కుండీలు రెండు వెస్ట్రన్ కుండీలను) చక్కని ప్రణాళికతో పక్కాగా నిర్మాణాన్ని చేపట్టి పాఠశాలకు అందిస్తున్నారు. పత్రికలో వచ్చిన కథనానికి ఎంతో దయార్ద హృదయంతో స్పందించి ఐదున్నర లక్షల రూపాయలతో మూత్రశాలల నిర్మాణాన్ని చేపట్టి మా పాఠశాలకు ఇతోధికంగా సహాయ సహకారాలందించిన,అందరికీ విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతాభి వందనములను తెలియజేయుచున్నారు. ఇంకా మున్ముందు మరింతగా పాఠశాల కనీస వసతుల నిర్మాణంలో చేయూతనిస్తారని విద్యార్థుల విద్యాభివృద్ధి సజావుగా జరగడానికి తోడ్పాటునందిస్తారని ఆశిస్తూ మన :పూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాం. - **ఉపాధ్యాయులు & విద్యార్థినీ విద్యార్థులు జడ్పిహెచ్ఎస్ వస్పుల, మిడ్జిల్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ.**



మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలోని వస్పుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరిపడా మూత్రశాలలు లేకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బడిలో 271 మంది విద్యార్థులు చదువుతుండగా వారిలో 99 మంది బాలికలు, 172 మంది బాలురు. బాలికల కోసం ఇక్కడ ఒకే మూత్రశాల ఉండడంతో మూత్రవిసర్జన కోసం నిత్యం వరుసలో నిలబడాల్సి వస్తోంది.












**I, S. Chaithanya, the Principal T.S.R.S.&JC(B), Lingampally** heartful thanks to abhaya and their generosity & kind heartedness. Just by drafting one Letter, they understood our problems. I was completely in confused state of mind for express our problems that we are facing in our institution.

Sri Balachandra, Founder, abhaya Foundation is such a personality who understood us and given valuable time to visit our institution. The moment he stepped in our campus under scorching Sun, we felt very delighted.

The way you chant "Brahmarpanam, Brahma havihi.. sloka in the dining hall with perfect dedication admired us. The way he started communication with our children while having lunch by asking the questions like the good and bad about our institution was wow. The way he observed our dormitories, bathrooms, dining hall, hand wash areas, and their neatness at microscopic level inspired us.

He has given a clear conclusion that it is not due to the lack resources but it's due to the lack of maintenance and responsibility among the children which is the cause of worst situation in the campus.

All the minute issues of the hostel children he touched in a smooth manner and guided the children to do well in his own style. His counselling helped me and my staff to deal with behavioural problems of the hostel students.

The translation activity/task he has given for the children motivated them to learn/ know the importance of multi language skills.

Thanks for giving a valuable book "Compass", which I would like to keep in my library and make it available for the children. We know that he has lot of choices when it comes to donating, and we are so grateful that he had chosen to donate to our cause.

“We have a lot of work to do and your generous donation helps us to get that important work done. Thankyou,














# abhaya FOUNDATION
# CSR Update - Telangana

## అభయ ASK కేంద్రం - టెలికాం కాలనీ, ఖానాజీగూడ, సికింద్రాబాద్

ASK సెంటర్ ను శ్రీ బాలచంద్ర సార్ గారు మరియు వారి మాతృమూర్తి శ్రీమతి రాజమ్మ గారితో సహా సందర్శించడం జరిగినది. వారు విద్యార్థిని విద్యార్థులతో గడిపిన సమయం వెలకట్టలేనిది. వారు విద్యార్థులతో పంచుకున్న కొన్ని విషయాలు మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మొదటగా రాజమ్మ గారు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశిస్తూ, సేవకు వయస్సు తో సంబంధం లేదని సేవ అనే పదానికి అర్థం తెలియని వయసులో కూడా సేవ చేయొచ్చు అని చెబుతూ, తన బిడ్డ అయిన బాలచంద్ర గారు బాల్యంలో చేసిన కొన్ని విశేషాలను, సందర్భాలను ఉదాహరణలుగా ప్రస్తావించారు. దాదాపు అర్థ శతాబ్దం క్రితం జరిగిన ఒక సంఘటన గుర్తు చేసుకుని మురిసిపోయిన ఆ మాతృమూర్తి ప్రేమ అనిర్వచనీయం.




సరైన సదుపాయాలు లేని ఆనాటి పరిస్థితులలో తన పిల్లలను చదివించడానికి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారో మరియు తమ పుత్రులు నారాయణ రంగయ్య, రేవతి, బాలచంద్ర, శ్రీనివాస్ ఎంతటి కష్ట పరిస్థితులను ఎదుర్కొని చదువుకున్నారు అని ఉదహరిస్తూ, అన్ని సదుపాయాలున్న నేటి విద్యార్థులు ఏవిధంగా వాటిని అందిపుచ్చుకొని ప్రగతి పథంలో పయనించాలో తెలియ జేస్తూ. . . సమాజానికి తమ వంతు సేవ చేయడం ఏ రోజు మరిచిపోరాదని ఆశీర్వదించారు .

గౌరవనీయులైన బాలచంద్ర సార్ విద్యార్థులకు సుహాసిని అనే టీచర్ను వీడియో కాల్ ద్వారా పరిచయం చేశారు. పరీక్షల సందర్భంగా కొన్ని విషయాలను విద్యార్థులతో సంభాషించ వలసిందిగా సుహాసిని గారిని కోరగా, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని మంచి ఆహార నియమాలను పాటించాలని, నిబద్ధత కలిగి దృఢ సంకల్పంతో పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధమవ్వాలంటూ సలహా ఇచ్చారు .
బాల సార్ గారు సుహాసిని గారి గొప్ప గుణాల గురించి కొన్ని విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు .సందర్భోచితంగా విలువైన విషయాలను విద్యార్థులతో పంచుకున్న సుహాసిని గారికి మా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు.

పిదప బాలా సార్ way to success అంటూ నాలుగు F ల తో కూడిన ఒక సూత్రాన్ని వివరించారు. **F - Follow the Master, F - Face the Devil, F - Finish the Game, F - Fight to the End.**

అంటూ సంభాషణ కొనసాగించారు. విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. SUCCESS can't be spelt with out U అంటూ ప్రోత్సహించడం జరిగింది. ASK లాంటి కేంద్రంను Regal Rexnal లాంటి సంస్థలు ముందుకొచ్చి అభయ ద్వారా సాయం చేస్తున్నందుకు చాలా సంతోషంగా వుంది.- **దివ్య, టీచర్, ask, ఖానాజీగూడ, సికింద్రాబాద్.**

# abhaya FOUNDATION

## CSR Update - Telangana







### సాల్వీడ్ ప్రభుత్వ పాఠశాలకు అభయ చేయూత

అభయ కార్యదర్శి, శివ కృష్ణ చేత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సాల్వీడ్ యొక్క ప్రహారి గోడ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం జరిగింది.

20.04.2023 గురువారం నాడు ఉదయం 10:30 గంటలకు ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ మన్నన్ గారి అధ్యక్షతన పూర్తయిన పాఠశాల ప్రహారి గోడ ప్రారంభోత్సవం చెయ్యడం జరిగింది. అభయ స్వచ్ఛంద సంస్థ వారు F5 సంస్థ వారి ఆర్థిక వనరులతో సుమారుగా 3 లక్షల 50 వేల రూపాయల విలువ గల అభివృద్ధి కార్యక్రమాలు (2 లక్షల 50 వేల రూపాయల విలువగల PRECAST, 60 వేల విలువ గల కంప్యూటర్ & ప్రింటర్,మరియు 30 వేల విలువ గల తరగతి గది తలుపులు మరుగు దొడ్ల మరమ్మత్తుకు 10 వేల రూపాయలు వెచ్చించడం జరిగింది)

ఈ ప్రారంభ కార్యక్రమంలో MPP సత్యహరిచంద్ర గారు మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు మారుమూల ప్రాంతాలలోని పాఠశాలలో మౌళిక వసతులను అభివృద్ధి చేసినందుకు గాను వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచు బాలయ్య గారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గారు అభయ ఫౌండేషన్ వారికి విద్యాశాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు, అదే విదంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు చెయ్యడం జరిగింది. **- HM, STAFF & SMC, ZPHS SALVEED**


'స్వచ్ఛంద' సేవలు అభినందనీయం


విజన్ ఆంధ్ర

శుక్రవారం 21-04-2023

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

పాఠశాల ప్రహరీ గోడను ప్రారంభించిన జిల్లా విద్యాధికారి రేణుకా దేవి


ABN ఆంధ్రజ్యోతి

పాఠశాల అభివృద్ధికి అభయ ఫౌండేషన్ కృషి అభినందనీయం


ప్రజాసాక్షి

పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థ కృషి అభినందనీయం.....

# abhaya FOUNDATION

## CSR Update - Telangana

### Govt School, BandamKommu, Hyderabad

The Govt School at Bandamkommu lacks basic toilet facilities, assembly place inspite of schools' rich history of 63 years, no sponsorship and ownership to uplift the school's infrastructure though there are around 175 students in the school

Jagathi Team adopted the school to do their bit in adding value wherever there is a possibility with help from Sponsors

The school HM approached abhaya through Jagathi Team seeking their support. With the support of CSR Funds granted by AVINEON, Hyderabad, abhaya Jagathi teams now initiated new toilet facilities for girls and boys and a common platform for daily assembly, regular events and students dining. Very soon the school will have value addition. Thank you all for the support
**- Team Jagathi**












# abhaya FOUNDATION

# CSR Update - Telangana




I am the Principal, TSRS&JC(G), Bodhan at Yedapally. We thank Sri Balachandra Sir and abhaya Foundation for inspirational services to our school and Society.

I came to know about abhaya Foundation on 28th March, 2023 through our webinar online education team head. After receiving the contact number, I requested Balachandra Sir to help us to know the procedure to approach the abhaya Foundation. Sir guided me with suitable instructions.

I wanted to know about the person who is doing this much Service to the Society in present days. I called Sir and asked like a child. Balachandra Sir posted all the videos, messages related to charity works of abhaya Foundation. I felt very happy after watching all those videos and inspired. I wanted to become abhayan.

I requested Sir to visit our institution and help the school in getting Science Lab. He is very kind enough to visit our institution on April 5th and interacted with the students. He observed the enthusiasm, knowledge, discipline of the children. By interacting with all the children, he understood the need of the Science Lab and dining shed in the school. Sir announced the sanction of Rs.10 Lakh towards the construction of the Science Lab and asked to submit the details on Dining shed.

He presented the book Compass to us in his first visit. All the children, parents, we, the staff members, head office and all local officials and village wellwishers felt very happy about the news and thanked Sir for his kind support.

I was moved by Sir's kind attention to each important factor, commitment to works inspite of unexpected tough situations.

Accordingly, abhaya sanctioned Rs.3,50,000/- towards building construction material while the remaining amount will be sanctioned as per the work progress. Many officials, parents, students, staff joined the bhoomi pooja of the Science Lab on April 13. Pillars work of Science Lab is going on now in our school.

This Science Lab helps our school and College children to experience the learning by doing activities, joyful learning. It's a great encouragement for the students.

Book 'Compass' written by Balachandra Sir is a very useful book to the students,teachers and all the elders. It has many doubts, questions raised by the children about their studies, goals, life style etc. All these questions are answered by the Sir with clarifications explanations by taking suitable epic stories, quotes, poems, shlokas, real life examples, along with his experiences .

No stone is left untouched to inspire the readers in the book Compass.It is a Wonderful book, worth reading,Worth sharing with our children and students.

Heartful thanks to abhaya founder and his team for the valuable time, support to the government schools . We are indebted to abhaya and associated corporates. - **Suhasini, Principal, TSRS&JC(G), Bodhan at Yedapally.**




















ప్రజాజ్యోతి

Apr 2023 - Page 4

**అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 లక్షల విరాళం అందజేత**

CSR abhaya could have spent close to Rs.1 Cr CSR Funds granted by Hyderabad based Island Veerchemie Pvt Ltd., in adding value to 10 Govt High Schools in Medchal Dist in the last 9months. All school Children and faculties are expressing their gratitude for solving their issues. They are happily studying and writing exams. We thank all the corporates for coming forward for the bright future of this Nation. - **Team abhaya.**





Heartful thanks to you for all your valuable time and teachings to our children. Every point you thought through your life experiences, stories, slokas, poems is really what needed to the present generation girls. Today, we all are lucky to have you and your teachings in our campus Sir. Your energy at the end of the day, determination after hearing the tough news taught us good lessons today.

Your simplicity, knowledge, generosity, calculations, estimations, ideas, all skills in perfect combinations and proportions made all the children to learn a lesson for their life.

Your word to the Science Lab is not just because I asked. Because you have convinced and cross checked. I thank God for adding a wonderful person in my life sir. Hope God adds me in your way. I wish and pray for your long life. May the light of your enlightenment reach many. May the Divine Master always protect you.

Today your interaction with students is very nice sir. Students very keenly listened to your speech. I hope they are mesmerized with your speech . students and teachers are very happy with your donation to our school. Definitely we will take care of the construction. we owe you alot for giving donation to our school.

Your visit made our children happy. They forgot their sleep and enjoyed by your joyful and valuable words at that time. They also surprised by the way a great personality like you mingled with them. They didn't want to accept your send off but it's needed. We , the teachers as well as students leart what is a good dine for a human being. Capturing of students attention and sending the good ideas in their small brains and hearts was very much attracted by me. Knowing of problems from . students unknowingly was fantastic. Thank you so much for your kind donation for the to our student. - **TSRSJC(G) Bodhan @ yedapally.**

## Development works completed at Govt Boys High School, Thirumalghiri, Hyderabad

The Civil Work is neat and quality fixing is done. CC Camera, new Cycle Shed and Toilets Repair work is completed with your kind support. On our behalf and on behalf of students we thank abhaya Foundation and CSR Partners for getting the works done. We appreciate you humbly for granting us CSR Funds to the tune of Rs.3,00,000/- in developing our school.- **Sujatha, HM, Govt Boys High School, Thirumalghiri, Hyderabad**







## అభయ సాధికారక కేంద్రము - టెలికామ్ కాలనీ, కానాజి గూడ సికింద్రాబాద్

అభయ ఉచిత టైలరింగ్ తరగతులు మార్చ్ 13 వ తేదీన మొదలు పెట్టాము. మొదట బేసిక్స్ హెమ్మింగ్ హుక్స్, కాజాలు లాంటివి ప్రాక్టీస్ చేయించి బాడీ లంగా ఫుల్ బ్లౌస్ దాకా చేయించాము. రికార్డ్ సైజ్ తో పాటు పెద్దవి కుట్టి చూపించాము. ఈనెల 11వ తేదీన బాల చంద్ర సార్ గారు, కృష్ణవేణి మేడం గారు టైలరింగ్ తరగతి కి రావడం జరిగింది. మహిళలు తాము కుట్టినవన్ని చూపించడం జరిగింది, సార్ కొన్ని విషయాలు పద్ధతులు గురించి సంపాదన గురించి, కష్ట పడి ఎలా సంపాదించాలి అన్న విషయాలు మాకు చెప్పడం జరిగింది. మాకు అందరికీ ఎంతో స్ఫూర్తిగా అనిపించింది. అభయకు మా అందరి తరుపున ధన్యవాదాలు సార్. - **శ్రీలత,టీచర్,కనాజి గూడ సికింద్రాబాద్.**







## అభయ సాధికారక కేంద్రము, డబిల్పూర, తెలంగాణ

మార్చి నెలలో ప్రిన్స్ కట్, బోట్ నెక్, చొక్కా మరియు చెడ్డి నేర్పించడం రికార్డ్స్ రెడీ చేయించడం మరియు పెద్ద సైజు కుట్టించడం జరిగింది . అందరూ చక్కగా విజయవంతంగా నేర్చుకున్నారు. 3 6 స్టూడెంట్స్ నేర్చుకోవడం జరిగింది. మానస, రమ్య సెలవులు ఎక్కువ తీసుకోవడం వల్ల ఇద్దరు అమ్మాయిలని తీసివేయడం జరిగింది. 3 4 మంది మహిళలకు ధ్రువ పత్రాలు మరియు మిషన్స్ ఇవ్వడం జరిగింది. అభయ ఫౌండేషన్ తరపున జరిగిన ఈ కార్యమానికి గ్రామ సర్పంచి రూ.1,19,000/- చెక్కు ఇవ్వడం జరిగింది .11/4/2023 రోజున కృష్ణవేణి మేడం మరియు బాలచంద్ర సార్ వాళ్ళు వచ్చారు. గ్రామంలో శిక్షణ పొందిన వారికి మిషన్స్ ఇవ్వడం మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. అందరూ చాలా సంతోషంగా అభయ కు, సర్పంచికి, కాంటినెంటల్ వారికి కృతజ్ఞతలు తెలుపు కున్నారు. - **అనిత, టీచర్ , డబిల్పూర,తెలంగాణ.**

# 9 Pico Machines given to rural women at Suryapet, Telangana




Thank you సర్. తమరు మాట్లాడిన ఒక్కో మాట ఆణిముత్యం. చాలా గొప్పగా వున్నాయి. ఎన్నో మంచి మాటలు. చాలా స్ఫూర్తి పొందినారు మహిళలు. చాలా మాట్లాడుకున్నారు తమరి మాటల గురుంచి. తమరిలాంటి మహానుభావున్ని కలిసినందుకు నేను ధన్యురాలిని సర్. అభయ సంస్థ సహకారంతో సూర్యాపేట లో కొంత మార్పు వస్తుంది సర్ తమరు ఇచ్చే ఉపాధి అవకాశాలు వల్ల.

9 మంది గ్రామీణ మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వడం ద్వారా చాలా పెద్ద పని చేశారు మీరు. కుట్టు మిషను సంబంధిత జాగ్రత్తలు, మెళకువలు చూపించాడు రిపేర్ సర్వీస్ అబ్బాయిని వచ్చి. కొన్ని చిన్న ఇబ్బందులు వుంటే మహిళలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు. అంతా చాలా సంతోషంగా సంతృప్తిగా తిరిగి వెళ్లారు. అంతా తమరి దయ. తమరిని కలిసే అవకాశం అదృష్టం శ్రీ సురేంద్ర మోహన్ IAS గారి వల్ల దక్కింది. తమరు చెప్పిన మాటలు విడియో తీశాము. మళ్ళీ మళ్ళీ వినాలి విని మేము జ్ఞానం పెంచుకోవాలి అని. చాలా మంచి మాటలు.








అసలు గవర్నర్ గారు ఇక్కడి ఒంటరి మహిళల గురించి తెలుసుకుని మిషన్లు అందించేందుకు సాయం చేసింది తెలిసినప్పుడు ఈ నిరుపేద మహిళల ఆనందానికి అంతే లేదు అంటే నమ్మండి.

అభయ సంస్థ సభ్యులందరికీ మరియు తెలంగాణ రాజభవన్ సిబ్బందికి, ప్రత్యేకంగా Dr తమిళిసాయి సౌందర రాజన్ గారికి మా వందనాలు. **- రాధా కృష్ణ రెడ్డి, బాలభవన్, సూర్యాపేట, తెలంగాణ.**

## అభయ సాధికారక కేంద్రము- రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

